

## ఈ నెల 15 నుండి బుగ్గజాతర

### ఎమ్మెల్యేను ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఇబ్రాహీంపట్నం, నవంబర్ 9, ప్రభతవార్త :** ఈనెల 15నుండి ఆరుట్ల శ్రీశ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవా ప్రారంభం కానున్నాయి.సందర్భంగా ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్య దర్శులు రావుల భాషయ్య దాసరమోని రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని శనివారం తొర్రూరు క్యాంపు కార్యాలయంలో కలిసి జాతర ఉత్సవాలకు ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ,మంచాల పిఏసిఎస్ చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుంకరి పాండరినాథ్ గౌడ్, మాజీ ఎంపిటీసీ కావలి శ్రీనివాస్, నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి చీమల జంగయ్య యాదవ్ ఎండి వాజీద్ కావలి బుగ్గరాములు గుడ్డిమల్ల చంద్రయ్య మారగోని మాసయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## విద్యార్థుల మేధస్సుకు చెస్ పోటీలు దోహదం

**శామీర్‌పేట, నవంబరు 9, ప్రభాతవార్త** విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టటానికి చెస్ పోటీలు దోహదపడుతాయని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి పేర్కొన్నారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని విజ్ఞాన్‌భారతి హైస్కూల్ ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి 68వ చెస్ పోటీలను ఆమె విచ్చేసి ప్రారంభించారు. వివిధ జిల్లాల నుంచి సుమారు 200మంది వరకు విద్యార్థులు రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో పాల్గొనటం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డిఇఒ విజయకుమారి మాట్లాడుతూ ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు జాతీయ స్థాయి చెస్ పోటీల్లో పాల్గొనటం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఉత్సాహంగ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్, జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షులు గోనె హనుమంతరెడ్డి, ఎంఇఒ వసంతకుమారి, ఎస్‌జిఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిష్టయ్య, పిడి సత్తిరెడ్డి, అరుణజ్యోతి, కవిత, మదన్‌మోహన్‌రెడ్డి, మురళీకృష్ణ, ప్రిన్సిపల్ జంగారెడ్డి, వైస్‌ప్రిన్సిపల్ మనీగౌడ్, హెచ్‌ఎం సంగీత, పిఇటి ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## దివ్యాంగులకు సదరం క్యాంప్ స్థానికంగానే ఏర్పాటు చేస్తాం : ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 9 :** దివ్యాంగులు దివ్యాంగ పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌లోని మణికొండ, వనస్థలిపురం ప్రాంతాలకు వెళ్లి ఎన్నో వ్యయప్రయాసలను ఎదుర్కొంటున్నారని, ఇకపై అలా జరగకుండా సదరం క్యాంపును స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యనిర్వాహక అధికారి ఆధ్వర్యంలో జరిగిన అడ్వైజరీ కమిటీ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైద్యులు, ఇతర సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఎంతోమంది దివ్యాంగులు పరీక్షల కోసం హైదరాబాద్ వెళ్లాల్సి వస్తుందని, వారి పరిస్థితి ఎంతో బాధాకరంగా ఉంటుందని, దీనిని దృష్టిఓ పెట్టుకొని షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోనే సదరం పరీక్షలు జరిగే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు చేపడతానని ప్రకటించారు. సదరం క్యాంపులో వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించడం కోసం దివ్యాంగులు ఎంతో దూరం వెళ్లి ఆపసోపాలు పడుతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇకపై అలా జరగకుండా ఇక్కడే సదరం ఏర్పాటు చేసేవిధంగా కృషి చేస్తానని అన్నారు.

**వైద్యం కోసం వచ్చే వారిని ఆదరించండి**

షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే నిరుపేద ప్రజలను సిబ్బంది ఆదరించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. చిన్న రోగమైనా ఎంతో బాధతో, ఆందోళనతో వస్తారని అలాంటి వారి ఆందోళనను, మానసిక ఒత్తిడిని దూరం చేసే బాధ్యత వైద్యులపై ఉంటుందని గుర్తు చేశారు.

## మాలలు అందరూ సంఘటితం కావాలి

### చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



మాట్లాడుతున్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త :** మాలలు అభివృద్ధి చెందాలంటే ఎలాంటి విభేదాలు లేకుండా అంతా ఒకేతాటిపైకి రావాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శాస్త్ర గార్డెన్స్ లో జరిగిన మాలమాల ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఇబ్రహీంపట్నం చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి.. మాల మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం వేదిక వరకు భారీ ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... జాతి ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చని చెప్పారు. రాష్ట్రంలో మాలల సంఖ్య తక్కువని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీంతో ఏ అంశంలోనైనా మాలలను మేనేజ్ చేయొచ్చని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయని పేర్కొన్నారు. 30 లక్షల మలల కోసం జరిగే జాతి పోరాటంలో ప్రతి ఒక్కరు సైనికుల్లా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాల ఉద్యోగులను వేధిస్తే ఊరుకునేదని హెచ్చరించారు. మాలల ఐక్యవేదిక కన్వీనర్ మారయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో బుద్ధవనం ఓఎస్‌డి మల్లేపల్లి లక్ష్మయ్య. ప్రముఖ కార్డియాలజిస్ట్ ఎంఎఫ్ గోపీనాథ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సర్వయ్య, సమతా, సైనిక్ దళ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దిగంబర్ కామ్లే, ఉద్యమ కారుడు ప్రజా గాయకుడు రేంజర్ల రాజేష్, మాల మహానాడు నాయకుడు చెన్నయ్య, స్థానిక నాయకులు రాములు, భర్తకి జగన్, హనుమన్ల కిష్టయ్య, ఆవుల మల్లేష్, చిలకల బుగ్గ రాములు, ఎస్పిఆర్ మల్లేష్, టి బాలచందర్, డాక్టర్ అబ్బయ్య, లక్కమాళ్ళ కిరణ్ స్థానిక ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్



అలియాబాద్‌లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, నవంబరు 9, ప్రభాతవార్త మేడ్చల్ జిల్లా ప్రతినిధిః** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. శనివారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ సర్వేలో ఎన్యుమరేటర్లు నిర్దేశిత ప్రొఫార్మాల నమోదులో కోడింగ్‌ను నింపాలని, సూపర్‌వైజర్లు పూరించిన ప్రొఫార్మాలను కోడింగ్‌లను పరిశీలించాలని స్పష్టం చేశారు. వివరాలను సేకరిస్తున్న విధానాలను కలెక్టర్ ఎన్యుమరేటర్లను, సూపర్‌వైజర్లను అడిగి తెలుసుకున్నారు. పుస్తకంలో ఇచ్చిన ఇచ్చిన విధంగ కోడింగ్‌లను ప్రొఫ్రార్మాలో నింపాలన్నారు. మొదటి రోజు కాబట్టి నిదానంగ తప్పులు జరగకుండ జాగ్రత్తగా పూరించాలని ఎంపిడిఓ కూడ పరిశీలించాలని కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మమతాబాయి, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పాలిట్రిక్స్‌లో పేట నవాబులు

## ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, చైర్మన్లుగా సేవలు

**నవాబుపేట నవంబర్ 9, ప్రభాతవార్త:** నాటి నుండి నేటి వరకు ప్రత్యక్ష, పరోక్ష రాజకీయాల్లో నవాబుపేటకు సముచిత స్థానం ఉంది. వికారాబాద్ నియోజవర్గం పరిధిలో ఉన్న ఈ మండలానాకి చెందిన వారు ప్రత్యక్ష, పరోక్ష రాజకీయాల్లో ప్రధాన భూమిక పోషించారు. అనడంలో అతిశయోక్తిలేదు. నాడు వికారాబాద్ సమితి ప్రెసిడెంట్ నుండి మొదలుకొని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, కేంద్ర, రాష్ట్ర స్థాయి పదవుల వరకు ఈ మండలం నుండి ప్రాతినిథ్యం వహించిన నాయకులు ఉన్నారు. 40 సంవత్సరాల రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే అప్పటి నియోకవర్గం నేటి జిల్లా కేంద్రం వికారాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వరకు రాజకీయ సేవలు అందించారు. వికారాబాద్ సమితిగా ఉన్నపుడు మండల పరిధిలోని పులుమామిడి గ్రామానికి చెందిన స్వర్గీయ పట్లోళ్ళ లింగారెడ్డి సమితి ప్రెసిడెంట్‌గా సేవలు అందించారు. ఆయన యువకుడుగా ఉన్నప్పుడే రాజకీల్లోకి ఆరంగెట్రం చేశారు. సాధారణ రైతుకుటుంబం నుండి వచ్చిన ఆయన రాకీయాల్లో ప్రధాన భూమిక పోషించినట్లులో గ్రామస్తులు చెప్పారు. అదే తరహాలో అలుపు ఎరగని నిక్కార్సయినా కాంగ్రెస్ నాయకునిగా అదే గ్రామానికి చెందిన సోమనోళ్ళ మాణిక్‌రెడ్డి కూడ నియోజకవర్గం స్థాయిలో పార్టీకి సేవలు అందించారు. మండలానికి జడ్పీటీసీగా సేవలందించి వయోభారంతో పరోక్ష రాజకీయాల్లో ఉంటున్నారు.ఆయన ఉద్యోగాన్ని వదిలేసి సర్పంచ్‌గా ఎన్నికై ఏకదాటిగా 35 సంవతరాలు మాణిక్‌రెడ్డి, 5 సంవత్సరాలు ఆయన సతీమని సుమతమ్మ గ్రామానికి సర్పంచ్‌లుగా సేవలు అందించారు. ఇదే గ్రామం నుండి మరో రాజకీయ ఉద్దండుడు కొంపల్లి యాదవరెడ్డి కేంద్ర రాజకీయాల్లో ప్రధాన భూమికను పోషించారు. మండలానికి జడ్పీటీసీగా, ఎమ్మెల్సీగా సేవలందించారు. ప్రస్తుతం కూడా రాజకీయాల్లో కీలకంగా కొనసాగుతున్నారు. ఆయన విద్యార్థి నాయకునిగా రాజకీయలల్లోకి వచ్చారు. అప్పటి నుండి ఇప్పటీ వరకు తగ్గేదే లేదంటూ ఉన్నత స్థాయిలో రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తున్నారు. ఆయన మండల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన అత్తాపూర్ గ్రామస్తుడు జీ నాగేందర్‌గౌడ్ మండలధ్యక్షునిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సేవలు అందించారు. రాష్ట్ర స్థాయిలో విద్యా శాఖలో మౌళిక సదుపాయాల కల్పన శాఖ చైర్మన్ వరకు రాజకీయ సేవలు అందించారు. ప్రస్తుత క్రీయశీల రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ఆయన భార్య సువర్ణదేవి కూడా ఎంపీపీగా, గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సేవలు అంధించారు. ఆయన సమకాలీన రాజకీయాల్లో ఆరంగెట్రం చేసిన ప్రస్తుత ఎమ్మెల్యేలుగా కాలె యాదయ్య, గేటువనంపల్లి గ్రామానికి చెందిన స్వ



సంజీవరావు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే
నాగేందర్‌గౌడ్ రాష్ట్ర విద్యా మౌళిక సదుపాయాల కల్పన శాఖ మాజీ చైర్మన్

ర్గస్తులైన బీ సంజీవరావు, ఆయన సతీమని మధురవేణి లేడి సింగంగా దళిత నేతల్లో కలికితు రాళ్ళుగా నియోజ



కొంపల్లి యాదవరెడ్డి మాజీ ఎమ్మెల్సీ
కాలె యాదయ్య చేవెళ్ళ ఎమ్మెల్యే

కవర్గం స్థాయిలో ప్రజలకు సేవలు అందించారు. కాలె యాదయ్య రాజకీయ ప్రస్థానం పీఏసీఎస్ చైర్మన్‌గా ప్రారంభమై జడ్పీటీసీగా, ఎంపీపీగా ప్రపంచ ప్రఖ్యాతి దేవాలయం తిరుపతి తిరుమల పాలక మండలి సభ్యునిగా ఆయన ప్రజలకు సేవలందించారు. ప్రస్తుతం చేవెళ్ళ ఎమ్మెల్యేగా మూడవసారి అలుపు ఎరుగని సేవలు కొనసాగిస్తున్నారు. స్వర్గస్తుడు బీ సంజీవరావు ప్రభుత్వ ఉద్యోగాన్ని తృణప్రయంగా వది లేసి ప్రజాసేవకు ఉపక్రమించి వికారాబాద్ ఎమ్మెల్యే బరిలో అలుపు ఎరుగని యుద్ధమే చేశారు. ఎమ్మెల్యేగా ఓటమి చవి చూసిన ఆయన వికారాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా మెరుగైన సేవలు అంధిచారు. ఫలితంగా ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారు. పదవికాలం ముగిశాక అనార్యోగరిత్యా మృతి చెందారు. ఆయన సతీమణి మధురవేణి కూడా ఎమ్మెల్యేగా పోటి చేసి ఓటమిని చవిచూశారు. దీంతో ఆమె రాజకీయాలకు దూరంగా ఉన్నారు. చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య తనయుడు కాలె శ్రీ కాంత్ సహితం స్థానికేతరంగా నియోజకవర్గం పరిధిలోని మొయినాబాద్ మండలానికి జడ్పీటీసీగా సేవలందించారు. ప్రస్తుత రాజకీయాల్లో చురుకుగా వ్యవహరిస్తున్నారు.

# పచ్చని పల్లెలో కల్తీ కల్లు చిచ్చు....

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్న సీఎం రేవంత్ సర్కార్ కల్తీ కల్లును పట్ల ఉదాసీనంగా ఉంటున్నదని విమర్శలు వస్తున్నాయి. పేదల ప్రాణాలను కబళిస్తున్న క్లోరల్ హైడ్రేట్, అల్ప్రాజోలంతో తయారీ చేసిన కల్లు గ్రామీణ ప్రాంతాన్ని అతలాకుతం చేస్తోంది. గడచిన పదేళ్లతో పోల్చుకుంటే ఇటీవల కాలంలో లైసెన్సులు లేని కల్లు దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. ఈత వనాలు పెద్దగా లేని ఈ ప్రాంతంలో విచ్చలవిడిగా కల్లు అమ్మకాలు సాగిస్తునారు. తక్కువ మోతాదులో ఉన్న ఈత కల్లులో మత్తు కోసం ఉపయోగించే నిషేధిత పదార్థాలు కలిపి తయారు చేస్తున్నారని తెలుస్తున్నది. వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాలలో ఇటీవల వెలసిన కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గిరిజన తండాల్లో నాటుసారాపై విరుచుకుపడే ఎక్సైజ్ అధికారులు అనుమతి లేని కల్లు దుకణాలపైన, నిషేధత మత్తు పదార్థాల రవాణాపైన చేపడుతున్న చర్యలు నామమాత్రంగా ఉంటున్నాయని విమర్శలు వస్తున్నాయి. గిరిజనుల వెనక బలమైన రాజకీయ నాయకులు లేకపోవడం వల్ల వారిపై అనేక కేసులు నమోదు చేసి ఉన్నతాధికారుల మెప్పు పొందుతున్నారు. కానీ నిషేధిత పదార్థాలు కలిపే కల్లు దుకాణాలపై దాడులు జరిగిన దాఖలాలు కనిపించడం లేదు. ఈ కల్లు దందా వెనక బలమైన రాజకీయ నేతల ఉండటమే కారణమని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి. ఇదే అదనుగా చూసుకుని గ్రామాల్లో రెండుకు మించి కల్లు దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇంకా పలుచోట్ల తెరుచుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పట్టణాల్లో వాటి సంఖ్య మరింత ఎక్కువగా ఉంటోంది. బడా కల్లు వ్యాపారులు పేద గౌడల నుంచి బలవంతంగా దుకాణాలను లాక్కుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. చాలా గ్రామాలలో గీతకార్మికులు కూడా ఈ బడా వ్యాపారులు జులుంపై మండిపడుతున్నారు. గత ఆరు మాసాలతో పోల్చుకుంటే కల్లుకు విపరీతమైన గిరాకీ పెరిగింది. రెట్టింపు స్థాయిలో అమ్మకాలు సాగడం వల్ల సొసైటీలు నడిపే బడాబాబులకు కాసులు కురుస్తున్నాయి. గీత కార్మికులకు యేటా దసరా ముందు తూతూమంత్రంగా నజనారా ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారు. ఒక్కో కుటుంబానికి కొత్త బట్టల కోసమని కేవలం రూ.2 వేలు ఇస్తున్నారని గీత కార్మికులు వాపోతున్నారు. ఎవరైనా నిలదీస్తే వేరే కేసుల్లో ఇరికిస్తామని భయపెడుతున్నట్లు ఆరోపణలు

## పొరుగు రాష్ట్రాల నుంచి సీహెచ్ రవాణా చోద్యం చూస్తున్న ఆబ్కారీశాఖ

వస్తున్నాయి.

ప్రజల ప్రాణాలపై పెను ప్రమాదం చూపించే రసాయనాల కల్లు సేవించి చాలామంది అస్వస్థతకు గురవుతున్నారు. నరాల బలహీనత, పెరాలసీస్, శ్వాసకోశం, గుండె వంటి రోగాలబారిన పడుతున్నారు. చాలామంది రసాయనాల కల్లు సేవించి మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి. కానీ ఎక్కడా కేసులు నమోదు కావడం లేదు. సాధారణ మరణాలుగా పరిగణిలోకి వస్తున్నాయి. మరణించిన వ్యక్తి తాలూకూ వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదు. దాని వల్ల శవానికి పోస్టుమార్టం నిర్వహించక వెలుగు చూడటం లేదు. కొన్ని చోట్ల నయానో బయానో ఇచ్చి కల్లు వ్యాపారులు చేతులు దులుపుకొంటున్నారు.

**కర్నాటక, మహారాష్ట్ర నుంచి రవాణా!**

సీహెచ్, అల్ప్రాజోలం వంటి నిషేధిత రసాయన పదార్థాలు కర్నాటక, మహారాష్ట్ర నుంచి రవాణా అవుతున్నట్లు తెలుస్తున్నది. రెండు రోజుల క్రితం పోలీసులు కొడంగల్ వద్ద 20 కిలోల క్లోరల్ హైడ్రేట్ స్వాధీనం చేసుకున్నారు. ఇంత పెద్ద సంఘటన వెలుగు చూడటం ఆబ్కారీశాఖకు సవాలు విసిరినట్లయింది. వాస్తవానికి వారానికి రెండుసార్లు కర్నాటక రాష్ట్రం నుంచి ఈ పదార్థాలు సరిహద్దులు దాటించి తెస్తున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. తాండూరు ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు పొరుగు రాష్ట్రాల వారితో సంబంధాలు పెట్టుకొని దందా సాగిస్తున్నట్లు తెలిసింది. షోలాపూర్, గుల్బర్గా ప్రాంతాల నుంచి తరచూ రైళ్లలో సరకు తెచ్చి బషీరాబాద్, మంతటి, తాండూరు, రుక్మాపూర్ రైల్వేస్టేషన్లలో దించుకుంటున్నట్లు సమాచారం. బీదర్ రైళ్ల ద్వారా జహీరాబాద్, మర్పల్లి, వికారాబాద్‌కు కూడా రవాణా చేస్తున్నారని తెలిసింది. ఇవి కాకుండా కార్లు, జీపులను వినియో గించుకుంటున్నారు. 13 ఏండ్ల క్రితం ముంబాయి నుంచి తాండూరుకు వస్తున్న ఆర్టీసీ బస్సులో పెద్ద ఎత్తున సీహెచ్ తీసుకువస్తుండగా ఎక్సైజ్ అధికారులకు చిక్కారు. ఎక్సైజ్‌శాఖ అధికారులు, సిబ్బంది రసాయన పదార్థాలపై నిఘా పెడితే పెద్ద మొత్తంలో పట్టుబడే అవకాశాలు ఉన్నాయి.

## మహేశ్వరం నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్‌గా పాండురంగారెడ్డి

### ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి : కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



పాండురంగారెడ్డికి నియామక పత్రం అందిస్తున్న కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, నవంబర్ 9 ప్రభాతవార్త :** టిపిసిసి మీడియా మహేశ్వరం నియోజకవర్గం కో ఆర్డినేటర్‌గా ఉద్యమ నాయకుడు, రాజకీజానుభవం కలిగి సమర్థవంతంగా పనిచేయగలిలిన సీనియర్ రాజకీయ నాయకుడు కప్పాటి పాండు రంగారెడ్డి రెడ్డిని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి నియమించారు. కెఎల్‌ఆర్ క్యాంపు కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం అనంతరం పాండు రంగారెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా మీడియా ఇంచార్జ్‌గా సమర్థవంతంగా పనిచేగల సామర్థ్యం ఉన్న నాయకుడు పాండు రంగారెడ్డి అని అన్నారు. ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధితో ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రభుత్వ పథకాల పట్ల, ప్రభుత్వ పరిపాలన పట్ల ప్రజలకు ఉండే అపోహాలను నివృత్తి చేస్తూ చిత్తశుద్ధితో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా మీడియా కో ఆర్డినేటర్‌గా ప్రముఖ పాత్ర పోషించాలని ఆయన పాండు రంగారెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ఉపాధ్యక్షుడు దేప భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసిలు ఏనుటు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, మర్యాద మురళీ దర్‌రెడ్డి, సభావత్ క్రిష్ణానాయక్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బొక్క భూపాల్ రెడ్డి, ఎగ్గిడి క్రిష్ణ, కౌన్సిలర్ యాదన్న రాజునాయక్, మధన్ పాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బాబురావు, పాండుగౌడ్, సభావత్ గణేష్‌నాయక్, మహేందర్ కురుమ, కౌన్సిలర్ జంగయ్య, మహిళా నాయకురాలు పద్మక్క, సమతక్క, అమృత నాయుడు, జగదీశ్వర్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాలి కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి ..

### శ్వాసకోస సమస్యలతో ప్రజలు





పరిశ్రమ నుంచి వస్తున్న కలుషిత పొగమంచు

**కొత్తూర్, నవంబర్ 9, ప్రభాతవార్త :**

కొత్తూర్ పరిసర ప్రాంతాల్లోని ఐరన్ అండ్ స్పాంజ్ పరిశ్రమలు మనుషుల ప్రాణాలతో చలగాటమాడుతున్నాయి. కొత్తూర్ మున్సిపాలిటీకి చుట్టుపక్కల 10వరకు ఐరన్ ఆండ్ స్పాంజ్ పరిశ్రమలు ఉన్నాయి. ఈ పరిశ్రమల నుంచి వచ్చే పొగ వల్ల కొత్తూర్, తిమ్మాపూర్ పక్కనే ఉన్న తీగాపూర్‌వాసులు ఆనారోగ్యానికి గురవుతున్నారు. కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న మానస సరోవర్ ఐరన్ అండ్ ష్పాంజ్ పరిశ్రమల వల్ల పరిసర ప్రాంత ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిశ్రమల నుంచి వచ్చే పొగవల్ల పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఆనారోగ్యానికి గురవుతున్నారు. అంతేకాకుండా తీగాపూర్‌లోని రైతులు కూడా తమ పంటలను నష్టపోతున్నారు. ఈపరిశ్రమల నుంచి వచ్చే పత్తి పంట తీవ్రంగా పాడవుతున్నది. ఈ పొగతో పత్తి పంట నల్లగా మారి వ్యాపారులు ఎవరు కొనడం లేదు. అలాగే కూరగాయల పంటలు వేసే తిమ్మాపూర్, కొత్తూర్ రైతులు నష్టాల భారినపడుతున్నారు. కాలుష్యానికి కేరాఫ్‌గా మానస సరోవర్‌ఐరన్ అండ్ స్పాంజ్ కంపెనీతో ఆపార నష్టం జరుగుతుందని స్థానికులు వాపోతున్నారు. ఈ పరిశ్రమ నుంచి వచ్చే పొగవల్ల పరిసర ప్రాంత ప్రజలకు శ్వాసకోస ఇబ్బందులు వస్తున్నాయి. ఈ పరిశ్రమ నుంచి విపరీతమై పొగరావడం వల్ల ప్రతిరోజు ఉదయం ఈ ప్రాంతం నుంచి వెళ్లలంటే కనీసం రోడ్డు కూడా కనిపించడం లేదు. అంటే పరిశ్రమను ఎంత పొగ వదులుతున్నారో ఆర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా పరిశ్రమ వ్యర్థాలు యథేచ్ఛగా తీగాపూర్ నుంచి కొత్తూర్‌కు వచ్చే రోడ్డుపై పారవేస్తున్నారు. ఈ విషయం తీగాపూర్ గ్రామవాసులు కొత్తూర్ మున్సిపల్ కమిషనర్ ఇటీవల ఫిర్యాదు చేశారు. దీంతో కమిషనర్ పరిశ్రమ యాజమాన్యానికి నోటీసులు అందజేశారు. అయినా యాజమాన్యం ఇవేమి పట్టించుకోకుండా గాలి కాలుష్యాన్ని వెదజల్లుతునే ఉంది.ఇంత కాలుష్యం వెదజల్లుతున్న పొలుష్యన్ బోర్డు అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైన పొల్యూషన్ బోర్డు అధికారులు పరిశ్రమ నుంచి వచ్చే గాలి కాలుష్యాన్ని అరికట్టి ప్రజలు ప్రాణాలను, రైతులు పంట నష్టాన్ని తగ్గించాలన్నారు.

## తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనుల తనిఖీ

**శామీర్‌పేట, నవంబరు 9, ప్రభాతవార్త**

మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. శనివారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న మండల తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేలా చూడాలని తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డికి అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. ఆ తరువాత లక్ష్మాపూర్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించి వరి ధాన్యం కొనుగోలు, రైతులను నిర్వాహకులను పలువురిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత జగ్గంగూడలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆయన సందర్శించి పరిశీలించారు. సర్వేను పకడ్బంధీగ నిర్వహించాలని వివరాలను జాగ్రత్తగా సేకరించి పూరించాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి, పలువురు అధికారులు, సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పాల్గొన్న తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి



ఆమనగల్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోనీ పోలింగ్ బూత్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్ తాసిల్దార్ సిహెచ్ లలిత

## పోలింగ్ బూత్ కేంద్రాల పరిశీలన

**ఆమనగల్లు, నవంబర్ 9, ప్రభాతవార్త ;** 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, అందుకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కల్వకుర్తి ఆర్డిఓ శ్రీనివాసులు అన్నారు శనివారం అధికారి శ్రీనివాస్ ఆమనగల్ మండల కేంద్రంతోపాటు శంకర్ కొండ, మేడిగడ్డ తండాలలో పర్యటించారు. 18 ఏళ్లు నిండిన వారికి ఎన్నికల సంఘం నవంబర్ 9,10 తేదీలలో రెండు రోజుల పాటు ఓటర్ నమోదు చేసుకోవడం కొరకు తిరిగి అవకాశం కల్పించిందన్నారు. ఈ మేరకు బిఎల్‌వోల ఆధ్వర్యంలో బూత్ కేంద్రాలలో ఓటర్ నమోదు కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించేందుకు పోలింగ్ బూత్ కేంద్రాలను ఆర్డీవో శ్రీనివాస్ సందర్శించారు. ఓటర్ నమోదు కార్యక్రమాల తీరును బి ఎల్ ఓలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కార్యక్ర మాలను తీరును కూడా వారు పరిశీలించి సర్వేలో వివరాలు సేకరిస్తున్న ఎన్యు మరేటర్ లతో మాట్లాడారు. కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఏకపక్షంగా గ్రామ సంఘం ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**బొంరాస్‌పేట్, నవంబరు 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తూరు గ్రామ మహిళ సంఘాల మహిళలను మోసం చేసి కొత్తూరు గ్రామ సంఘాన్ని ఏకపక్షంగా ఎన్నిక చేసిన మహిళా సంఘం సిసి సునీత, కొత్తూరు బుక్ కీపర్ ఎల్లప్పగౌడ్ ల మీద చర్యలు తీసుకొని కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని దళిత ప్రజా సంఘాల నాయకులు కొత్తూరు చెంద్రయ్య అన్నారు. కొత్తూరు గ్రామంలో గత నెల క్రితం గ్రామ సంఘాన్ని మహిళలందరూ కలిసి గ్రామ కమిటీ ఎన్నిక చేశారు. ఆ ఎన్నిక సరియైనది కాదని గ్రామ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు చెప్పినట్లు తిరిగి సంఘం ఎన్నిక చేయాలి అని సూచించారు. ఆ కమిటీ ఎన్నికలో ఒకరు చదువుకున్న వాళ్ళు ఉండాలని ఆదేశించారు. వారు చూయించిన మహిళను ఎన్నికోవాలని మొదటి, రెండవ, మూడవ సమావేశంలో వారు చూయించిన మహిళ ఎన్నిక కాలేదని నాలుగవ సమావేశంలో రిజర్వ్ ఉండాలని ఆ రిజర్వ్ కూడా సీనియర్ సంఘాలకు కాకుండా చిన్న సంఘాలకు మాత్రమే ఆ రిజర్వుడు అని చెప్పి చిన్న సంఘాల నుంచి రాజకీయ నాయకులకు అ ు కూలమై మహిళను 25-10-2024 నాడు ఎన్నిక చేశారని తెలిపారు. ఆ ఎన్నిక సరియైనది కాదని రిజర్వు ఉంటే ఎస్సీ సంఘాల అందరికీ వర్తించేది రిజర్వుండాలని అక్కడున్న మహిళలు అబ్జెక్షన్ చేయడం జరిగింది తర్వాత మళ్లీ ఎన్నిక నిర్వహిస్తామని ఏపీఎం సీసీ గారు చెప్పడం జరిగిందన్నారు. ఈ కమిటీ ఎన్నిక విషయంలో ఎస్సీ బీసీ ల మధ్య ఎస్సీ ఎస్సీల మధ్య ఎస్సీ బీసీ మహిళల మధ్యగొడవలు జరిగే అవకాశం ఉందని తెలిసి దళిత ప్రజాసంఘాలు మండలం మహిళా సమైక్యకు వెళ్లి ఏపీఎం గారిని సీసీ గారిని ఈ కమిటీ ఎన్నిక విషయాలపై చర్చించి గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నిక చేయాలని చెప్పినారు మీరు చెప్పింది నిజమే అని ఏపిఎమ్ గారు సీసీ గారు ఒప్పుకున్నారు మేము చేసిన ఎన్నిక సరియైనది కాదని అన్నారు. దీన్ని రద్దు చేసి అందరితో మాట్లాడి మళ్లీ ఎన్నిక నిర్వహిస్తామని స్పష్టంగా సంఘాల నాయకులకు చెప్పడం జరిగింది కానీ వారు చెప్పింది ఏమి పాటించకుండా రాజకీయ నాయకుల ఆదేశా ుసరమే కొత్త కమిటీని కొనసాగిస్తున్నారని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

ఇది సరైనది కాదని ఏకపక్షంగా వ్యవహరిస్తున్న సిసిపై చర్యలు తీసుకొని కొత్త కమిటీ రద్దుచేసి మళ్ళీ ఎన్నిక జరపాలని డిమాండ్ చేస్తున్నాం. రెండు రోజులలో చర్యలు తీసుకోకపోతే ప్రజాసంఘాలతో కలిసి జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కే చంద్రయ్య, కొడంగల్ నియోజకవర్గం అధ్యక్షులు యు.రమేష్ బాబు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా నాయకులుకే దస్తప్ప పాల్గొన్నారు.

## షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి పది వీల్ చైర్లు

### ఆర్డీవో ఎన్.ఆర్.సరిత



ప్రభుత్వ ఆసుపత్రికి వీర్ చైర్లను అందజేస్తున్న ఆర్డీవో ఎన్.ఆర్.సరిత

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 9 :** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు షాద్‌నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి శనివారం స్థానిక ఆర్డీవో ఎన్.ఆర్.సరిత పది వీల్ చైర్లను అందజేశారు. ఇటీవలే జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అత్యవసరంగా రోగులకు అవసరపడే వీల్‌చైర్ల కొరత ఉన్న విషయాన్ని సిబ్బంది ద్వారా తెలుసుకున్న కలెక్టర్ స్థానిక ఆర్డీవో ఎన్.ఆర్.సరితకు వాటిని సమకూర్చాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వీల్ చైర్లను ఆసుపత్రిని సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు.

**జడ్పీ హైస్కూల్‌ను తనిఖీ చేసిన ఆర్డీవో**

పట్టణంలోని ఫరూఖ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను షాద్‌నగర్ ఆర్డీవో ఎన్.ఆర్.సరిత సందర్శించారు. పాఠశాల పర్యావరణం అపరిశుభ్రంగా ఉండడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకన్నతో ఫోన్ ద్వారా మాట్లాడి పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్య పనులను వెంటనే చేయించాలని కోరారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంటశాల, భోజనాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో ఆమె నేరుగా మాట్లాడారు.

# ఆనాటి జ్ఞాపకాలు మధురాతి మధురం

**పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో గుర్తుచేసుకున్న వైనం**

**పెద్దేముల్, నవంబరు 9, ప్రభాతవార్త:** ఆనాటి జ్ఞాపకాలు మదురాతి మధురం అంటు విశ్రాంత ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. మాజీ సర్పంచ్ కిషన్‌రావు అధ్యక్షతన శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో 1994-95 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు పాఠాలు నేర్పి, తమ జీవితాలకు మార్గదర్శకులుగా నిలిచిన ఉపాధ్యాయులనువిద్యార్థులు ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు పొందారు.

ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు గూడచారి, కాశీనాథ్, గాలయ్య, ఆనంద్, జగదాంబ, సంధ్యారాణిలు మాట్లాడుతూ ఆనాటి విద్యార్థులు తమను గుర్తించుకొని తమను సన్మానించడం అభినందనీయమని అన్నారు. చదువుతోపాటు సంస్కారం చాల ముఖ్యమని, అవి మీలో ఉన్నాయని అన్నారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించిన వారు, వారి వంశం ఉన్నంతవరకు సుఖసంతోషాలతో ఉంటారని అన్నారు. మీరందరు మరింత ఉన్నత స్థానంలో రాణించాలని ఆకాంక్షించారు, మీ అందరి అభిమానం చూస్తుంటే మాకందరికి జన్మదిన వేడుకలను చేస్తున్నంత సంతోషం కలిగిందని అన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమకు తమ గురువులనునేర్పిన విద్య వల్లే మేము ఇంత మంచి స్థాయిలో ఉన్నామని అన్నారు. వారి ఆశీస్సులే మాకు శ్రీరామరక్ష అని కొనియాడారు. ఆనాడు చేసిన అల్లర్లు, మాస్టార్లు వేసిన మొట్టికాయలు, పదే పదే గుర్తించుకొని మురిసిపోయారు. 30 ఏళ్ళ తరువాత ఒకే చోట కలుసుకున్న స్నేహితు లంతా చిన్ననాటిజ్ఞాపకాలను గుర్తు చేసుకుంటు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో చేసిన ఆటపాటలు ఉర్రూతలూగించాయి.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**దోమ, నవంబరు 9 ప్రభాతవార్త.:** ప్రభుత్వ అందిస్తున్న ఆరు గ్యారంటిలు ఉచిత పథకాలను అందరుసద్వినియోగం చేసుకోవాలని రాకొండ గ్రామం మాజి సర్పంచ్ చాపల వెంకటయ్య, మాజి ఉపసర్పంచ్‌కొత్తజంగయ్య అన్నారు. శనివారం నాడు దోమ మండల పరిదిలోని రాకొండ గ్రామములో ఆరుగ్యారంటీ పథకాల్లో అమలులో బాగంగ పర్గి ఎమ్మెల్యే రాంమెహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మహిళలు ఉచితగ్యాస్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భముగ వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం ఇచ్చిన హామిలన్ని నెరవేరుస్తుందని తెలిపారు. గ్రామములోని 41 మందికి గ్యాస్‌పత్రాలు అందజేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ ఆమలు చేయబోతున్న ఆరు గ్యారంటీలుసంక్షేమాలు అన్ని వర్గాల ప్రజలకు అందించడము జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములోపంచాయతీకార్యదర్శి రవికుమార్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కొత్తచంద్రయ్య, చాపల శ్రీనివాస్, రాకొండగ్రామ సంఘం అద్యక్షురాలు కొత్తలక్ష్మి, ప్రమీల, పద్మమ్మ, స్థానిక నేతలు పాల్గోన్నారు.

## ఓటుహక్కుకు దరఖాస్తు చేసుకోండి

**దోమ, నవంబరు 9 ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటుహక్కుకోసందరఖాస్తు చేసుకోవాలని యంపిడివో మహేశ్‌బాబు అన్నారు. శనివారం నాడు మండల పరిదిలోని బాస్పల్లి గ్రామములోని పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ల నమోదు సెంటర్‌నుపరిశీలించారు. ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ 1, జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరు ఓటుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుపారం 6 ద్వారా కొత్తఓటు కోసం, దరఖాస్తుపారం 7 ద్వారా ఇంతకు ముందు ఉన్న ఓటర్‌లిస్టులో అభ్యంతరాలు, దరఖాస్తుపారం 8 ద్వారా సవరణలు, ఇంటిచిరునామ, కొత్త ఏపిక్ దివ్యాంగులుగా నమోదు, చేసుకోవచ్చునిఅన్నారు .ఓటర్ల నమోదుకై సంవత్సరములో జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్, నాలుగు అర్హతతేదిలనునిర్ణయించడము జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో యంయివో వెంకట్‌నాయక్, పంచాయతి కార్యదర్శి రవి, జూనియర్ అసిస్టెంట్ సరిత, పీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గోన్నారు.

## మేడ్చల్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన సిడిఎంప శ్రీదేవి



**మేడ్చల్, నవంబరు9. ప్రభాతవార్త :** సిడిఎంప శ్రీదేవి శనివారం మేడ్చల్ మున్సిపాలిటీలో అకస్మిక పర్యటన చేశారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మున్సిపాలిటీల పనితీరు, చేపడుతున్న పనులు, అభివృద్ధి కార్యాకలాపాలను తెలుసుకునేందుకు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. మున్సిపల్ పాలకవర్గ పనితీరు, అధికారుల విధులు, మున్సిపాలిటీలో కొనసాగుతున్న పనుల వివరాలు తెలుసుకుంటున్నానని ఆమె ఈ సందర్భంగా వివరించారు. పర్యటనలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డితో సమావేశమై మున్సిపల్ వివరాలు తెలుసుకున్నారు. విదుల్లో చేరి పదిరోజులైందని, శాఖపరమైన వివరాలు తెలుసుకునేందుకే తన పర్యటన అని ఆమె తెలిపారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ అభయ హత్యాచార కేసులో దోషులను కఠినంగా శిక్షించాలి

**ధర్నాచౌక్, నవంబర్ 9, ప్రభాతవార్త:**

కలకత్తా ఆర్జికార్ జూనియర్ డాక్టర్ అభయ హత్యాచార కేసుపై సీబీఐ విచారణ వేగవంతం పూర్తిచేసి, దోషులను నిర్ధారించి, వారిని కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల ఐక్య కార్యాచరణ, తెలంగాణ నేతలు డిమాండ్ చేశారు. శనివారం చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ, తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన సభలో వివిధ ప్రజాసంఘాలు, ప్రగతిశీల మహిళా సంఘాలు, ఎన్ఎఫ్ఐడబ్ల్యు, సీఎంఎస్, పి.వై.ఎల్., పి.డి.ఎస్.యు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అభయకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు, హింసను అరికట్టటానికి ప్రభు త్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని, అభయ నిందితులను కఠినంగా శిక్షించటం ద్వారా దేశం మొత్తానికి ఒక సందేశం ఇవ్వాలని కోరారు. విద్యాసంస్థలు, హాస్పటల్స్, కార్యాల యాలలో మహిళలపై, బాలికలపై ఎటువంటి దాడులు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, పీఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు జి.అనసూయ, స్వరూప, జాతీయ నాయకులు ఝాన్సీ, సంధ్య, విద్యార్థి సంఘం నా యకులు పి.వై.ఎల్.ప్రదీప్, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్, పిడిఎస్‌యూ నేత నాగరాజు, రామకృష్ణ, చైతన్య మహిళా సంఘం నాయకులు శ్రీదేవి, డివైఎఫ్ఐ నాయకులు వెంకటేష్, విజయలక్ష్మి పండిట్, డాక్టర్ సమీర, ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఏడుగురిపై కేసునమోదు

### రూ. 8300 స్వాధీనం : ఎస్ఐ గిరి



**పెద్దేముల్, నవంబరు 9, ప్రభాతవార్త:** పేకాట ఆడుతున్న ఏడుగురిపై కేసునమోదైన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని నాగులపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకున్నపోలీసులు దాడులు చేసారు. ఏడుగురు పేకాట ఆడుతుండగా పోలీసు సిబ్బందిని చూసి కొందరు పారిపోగా నాగులపల్లి గ్రామానికి చెందిన బాలప్పగారి వీరారెడ్డి, అతడి వద్ద రూ. 4 వేలు, జక్కుల శ్రీనివాస్ అతడి వద్ద రూ. 300లు, మట్ట నర్సిములు అతడి వద్ద రూ. 4 వేలు మొత్తమురూ. 8300 వేలు స్వాదీనం చేసుకున్నారు. నర్సాపూర్ గ్రామానికి చెందిన మల్లేశం, గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన ఈడిగి శ్రీనివాస్, నాగులపల్లిగ్రామానికి చెందిన దాసరి రవి, బోయిని విటల్ పారిపోయారు. ఈ మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేసున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రతి ఇంటిని సర్వే చేయాలి



**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర సర్వే ప్రతి ఇంటికి తప్పని సరిగా చేయాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ, పెద్ద ఎల్కిచర్ల గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజల నుంచి సిబ్బంది చేకరిస్తున్న వివరాలను, స్టిక్కర్ అతికించే తీరును ఆయన తెలుసుకున్నారు. అధికారులు ప్రజలకు పూర్తి వివరాలను తెలియజేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రావన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాభావం కలిగివుండడం అభినందనీయం

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 9, (ప్రభాతవార్త):** సమాజంలో సేవాభావం కలిగివున్న వారిని అభినందించాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు కలాం పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇమ్మడి బుచ్చన్న ఆటవస్తువులు బహుకరించారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు తమ వంతు సహాకారం అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఎంత సంపాదించిన కొంత దానం చేయడంలో ఉన్న తృప్తి ఎక్కడ ఉండదని ఆయన పెర్కోన్నారు. చాల మంది సంపాదనపై శ్రద్ద చూపుతారని కొంతమంది మత్రమే దాన ధర్మాలపై ఆసక్తి కనబరుస్తారని తెలిపారు. ఇతరులకు సహాయం చేయడం వల్లన వారికి ఆ బగవంతుడు మేలు చేకురుస్తాడని ఆయన పెర్కోన్నారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు జగదీశ్వర్, పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు సునీత, లైన్స్ క్లబ్‌ఆఫ్ హైదరాబాద్ అవరెస్ట్ అధ్యక్షుడు జయకుమార్, శ్రీనివాస్, శంకర్, వెంకటరెడ్డి, మహ్మద్ ఎజాజ్‌ఆలీ పాల్గొన్నారు.

## సర్వే ప్రక్రియను పరిశీలించిన ఎంపీడీఓ



**పరిగి రూరల్, నవంబర్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా తలపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి రాజకీయ మరియు కులసర్వే లో భాగంగా శనివారం పరిగి మండలం లోని గడిసింగాపూర్ గ్రామంలో సర్వే జరుగుతున్న విధానాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎంప కరీం పరిశీలించారు. మండలంలోని 37 గ్రామ పంచాయతీలకు 98 ఎన్యూమరేటర్లు 13326, ఇండ్లకు స్టిక్కరింగ్ చేసి ఇంట్లో వివరాలను సేకరించారని తెలిపారు. ఇట్టి సర్వేకు గ్రామ ప్రజలందరూ అందుబాటులో ఉండి అన్ని వివరాలతో సిద్దంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గోపాల్, సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి, భ్రమరాంబ, విజయ, వెంకట్ ఎన్యూమరేటర్లు పంచాయతీ సెక్రటరీ వాణిశ్రీ పాల్గొన్నారు.

## కులగణనకు ప్రజలు సహకరించాలి

**ఘట్‌కేసర్, నవంబర్ 9, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణనకు ప్రజలు సహకరించి వివరాలు తెలియజేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ బి.చంద్రశేఖర్‌లు పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న బీసీ కులగణన సర్వేను శనివారం పరిశీలించారు. పలు వార్డుల్లో ఎనుమ్యురేటర్లను అడిగి సర్వే వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు. ప్రజలు తమ కులానికి సంబంధించిన సమగ్ర వివరాలను ఇంటికి వచ్చే ఎనుమ్యురేటర్లకు తెలియజేయాలని పేర్కొన్నారు. కులగణన నోడల్ అధికారి పి. సత్యనారాయణ, మున్సిపల్ మేనేజర్ వెంకట్‌రెడ్డి, ఏఓ ఎంఎ.బాసిత్, ఎనుమ్యురేటర్లు పాల్గొన్నారు.

## కారు ఢీకొని చికిత్సపొందుతూ కూలీ మృతి

**ఘట్‌కేసర్, నవంబరు 9, ప్రభాతవార్త:** కారు ఢీకొనగా తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒకూలీ మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌కు చెందిన రైతు బాతుక కిష్టయ్య పొలంలో చత్తీర్‌ఘడ్‌కు చెందిన ఆస్మాన్‌బగేల్ (20) ప్యారా గడ్డి కోసే కూలీగా పనిచేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో అశోక్ లేలాండ్ వాహనంలో గడ్డి నింపుకొని ఎదులాబాద్ నుంచి కొర్రెముల వెళ్తుండగా రోడ్డుపై ఆపి పైకి అస్మాన్‌బగేల్ ఎక్కుతున్న సమయంలో అటుగా ఒక ఎర్టిగా కారు (టిఎస్30జె-2277) వచ్చి ఢీకొట్టింది. కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపి అస్మాన్‌బగేల్‌ను ఢీకొట్టగా తలకు తీవ్ర గాయం కావడంతో కూలీలు అతని మేడిపల్లి శ్రీకర ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అర్ధరాత్రి 12:20 గంటలకు మృతిచెందాడని, రైతు కిష్టయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ తెలిపారు.

**ప్రమాద సూచికలు ఏర్పాటు చేయమంటే దాడిచేస్తారా...!**

**హుస్నాబాద్‌రూరల్, నవంబరు9, ప్రభాతవార్త:** హుస్నాబాద్ శివారులోని ఆరెపల్లి రోడ్డులో సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచిస్తే అక్కడే ఉన్న కాంట్రాక్టర్, వర్కర్లు తనపై దాడికి పాల్పడ్డారని వాహనదారుడు రాజ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆరెపల్లి నుండి హుస్నాబాద్‌కు తన ద్విచక్ర వాహనంపై తన కుటుంబ సభ్యులతో వస్తున్న రాజ్‌కుమార్ రోడ్డు పనులు చేసేటప్పుడు పక్కనుండి మార్గాన్ని ఏర్పాటు చేసి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడం వల్ల వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కాంట్రాక్టర్‌కు చెబితే తనతోపాటు తనభార్యపై దుర్భాషలాడుతూ దాడికి పాల్పడ్డారని వాపోయారు. దాడిచేసిన వారిపై హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**గజ్వేల్ టౌన్, నవంబరు 9 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లోని 10వ వార్డు రామాలయం వీధికి చెందిన చిక్కుడు కిరణ్ గజ్వేల్‌లో ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్‌లో ట్రాలీ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తుండగా అతనికి భార్య పావని, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆగస్టు 20వ తేదీన గౌరారం వద్దనజరిగిన రోడ్డు ప్రమాదంలో కిరణ్ మృతిచెందగా, అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకున్న చెలిమి ఫౌండేషన్ సభ్యులు శనివారం రూ. 3500, నిత్యావసర సరుకులు, 11,500 నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు మంగలిపల్లి కిరణ్‌కుమార్, ఉపాధ్య క్షుడు కొండాపురం యాదగిరి, మాజీ అధ్యక్షుడు గుర్రం తులసీదాస్, గుంటుకు శ్రీనివాస్, పెద్దూరి శ్రీనివాస్, పిట్ల ఆంజనేయులు, యాట ఆంజనేయులు, గంగిశెట్టి రమేష్, నర్సింలు, నాగపురి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చదువు అంటే కేవలం మార్కుల పట్టీ కాదు : ఎంపి

**ముషీరాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త:** చదువు అంటే కేవలం మార్కుల పట్టీ కాదని, విద్యతో పాటు విద్యార్థులకు ఇతర కళలను కూడా నేర్పించాలని ఎంపీ ఈటెల రాజేందర్ సూచించారు. శనివారం దోమలగూడలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యం లో నిర్వహిస్తున్న డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్‌కు ఆయన ముఖ్య అతిధిగా హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో వారు తప్పిపోయారు అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ గతంలో పేద పిల్లలు, పెద్ద ఇంటి పిల్లలు అందరూ ఒకే స్కూల్‌లో ఒకే విధమైన విద్యను అభ్యసించేవారని, కానీ నేడు పేదవారి విద్య, పెద్దఇంటి వారి విద్య వేరు అయిపోయాయని గుర్తు చేశారు. నేడు కార్పోరేట్ పాఠ శాలలో విద్య తప్ప వేరే ఏవిధమైన యాక్టివిటీస్ లేకుండా పిల్లలకు స్కూల్‌కు వెళ్లటం భారంగా తయారయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పోరేట్ వ్యవస్థ వచ్చిన తరువాత కేవలం మార్కులు తప్ప అన్ని కళలు కనుమరుగవు తున్నాయని, ఇటువంటి పరిస్థితులలో పేద విద్యార్థులు చదువుకునే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పాఠశాలలో విద్యా ర్థులకు విద్యతో పాటు సంస్కారం, సభ్యత, మానవ సంబంధాలు, ఇతర కళలలో కూడా విద్యార్థులు రాణించే విధంగా, సమాజంలో ధైర్యంగా బ్రతకగలిగే ఆత్మస్థైర్యాన్ని కలిగించాలి.

## భవానీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**కంగ్టి, నవంబర్ 9 ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని జీర్గి తండాలో గల భవానీమాత సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని దర్శించుకుని ఆలయం లో ఎమ్మెల్యే డా.పి.సంజీవరెడ్డి, డిసిపి ప్రధాన కార్యదర్శి పి.చంద్ర శేఖర్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తండావాసులు అందరూ గత ఎన్నికల్లో డాక్టరు పి.సంజీవరెడ్డి కాంగ్రెస్‌పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలవాలని తండావాసులు మొక్కుకున్నారు. ఎమ్మెల్యేగా సంజీవరెడ్డి గెలుపొందడంతో తండావాసులు తమ మొక్కుబడిని చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తండావాసులు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఎన్నికల్లో గెలిపించడంతో మీకు ఎల్ల వేళలా ఋణపడి ఉంటానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు సర్దార్ నాయక్, పల్లవి పరశురాం, విఠల్‌రెడ్డి మాజీ ఎంపిటిసి, లక్ష్మణ్‌నాయక్, బాబు, మాజీ సర్పంచ్ దేవిసింగ్, తానాజీరావు, రాందాస్, సంతోష్‌పాటిల్, జీర్గి తండావాసులు ప్రజలు కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయిలో చెకుముకి పోటీలు

**నిజాంపేట్, నవంబరు 9, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జనవిజ్ఞాన వేదిక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలు 2024 పాఠశాలస్థాయి పోటీలు శనివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రతిభా ప్రశ్నావళిని ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాస్ ఆవిష్కరించి పరీక్షలు నిర్వహించారు. 8,9,10వ తరగతిల్లో విద్యను ఆర్జిస్తున్న తెలుగు, ఆంగ్లమీడియం విద్యార్థులు పరీక్షల్లో పాల్గొం టారని, ప్రశ్నాపత్రంలో మొత్తం 40 ప్రశ్నలు ఉండగా, 40శాతం ప్రశ్న లను 8వ తరగతి విద్యార్థులు, 60శాతం ప్రశ్నలు 9వ తరగతి విద్యార్థు లు, 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ప్రశ్నలు చేసే విధంగా రాష్ట్ర స్థాయి విషయ నిపుణులచే ప్రశ్నావళిని రూపొందించారని జనవిజ్ఞాన వేదిక జిల్లా సలహాదారు శ్రీనివాస్ రాథోడ్ పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో ముగ్గురిని ప్రథమ, ద్వితీయ, తృతీయులుగా నిలిచిన వారిని మండల స్థాయికి ఎంపికచేయడం జరుగుతుందన్నారు. మండలస్థాయి పరీక్షలు నవంబరు 21న, జిల్లాస్థాయి పరీక్షలు నవంబరు 28న, రాష్ట్రస్థాయి పరీక్షలు డిసెంబరు మాసంలో నిర్వహిస్తారన్నారు. విద్యార్థుల్లో సైన్స్‌పట్ల అవగాహన పెంపొందించేందుకు జనవిజ్ఞాన వేదిక కార్యక్రమాలు ఉపయో గకరంగా ఉన్నాయని తెలుపుతూ, విద్యార్థుల్లో కాంపిటిషన్ పరీక్షరాసే విధానం తెలుసుకుంటారని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను ఆర్జించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు సూచించారు.

## ఉత్సాహంగా సాగుతున్న రాష్ట్రస్థాయి క్రీడలు

**హుస్నాబాద్‌రూరల్, నవంబరు9, ప్రభాతవార్త:** హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ప్రారంభమైన 68వ ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు శనివారం రెండవరోజు ఉత్సాహంగా సాగాయని రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ క్రీడా పోటీల అబ్జర్వర్ శ్రీనివాస్ తెలిపారు. నిర్వహించిన లీగ్ మ్యాచ్‌లో గెలుపొందిన జట్లు నాకౌట్ దిశకు చేరుకున్నాయని నౌకౌట్ పద్ధతిలోనే ఆదివారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతాప్‌రెడ్డి కృషితో త్వరలో కోర్టు ప్రారంభం

**చేర్యాల, నవంబర్ 9, ప్రభాతవార్త:** చేర్యాల ప్రాంతప్రజల కోరిక మేరకు కాంగ్రెస్ పార్టీ జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కృషితో త్వరలో కోర్టు ప్రారంభం కాబోతుం దని చేర్యాల మండల సోషల్ మీడియా అధ్యక్షులు అందె నాని బాబు తెలిపారు. శనివారం పట్ట ణంలో ఏర్పాటుచేసిన సమావేశం లో అందె నానిబాబు పాల్గొని మాట్లాడుతూ చేర్యాల ప్రాంత బిడ్డ కొమ్మూరని, ఆయన గొప్ప ప్రజా నాయకుడన్నారు. గతంలో అధికా రంలో ఉన్న బిఆర్ఎస్ కోర్టు ఏర్పా టుకు ఏమాత్రం కృషి చేయలేద న్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కోర్టు స్టాఫ్ జీవో వచ్చిందన్నారు. కల్లబొల్లి మాటలతో నేనే మంజూరు చేయించానని చెప్పడం సిగ్గుచేటన్నారు. కాం గ్రెస్ పార్టీ త్వరలోనే చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా కూడా మారుస్తుందని అన్నారు.

**మండలంలో మొదలైన ఇంటింటి సర్వే**

**జహీరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠా త్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సామాజిక సర్వే శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రారంభించారు. మండల పరిధిలోని హొగ్గెల్లి గ్రామంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జడ్పి సిఈఓ జానకి రెడ్డి, మండల ప్రత్యేకాధికారి, ఎడిఎ భిక్షపతి, ఎంపిడిఓ మహేందర్ రెడ్డిలు హాజరై సర్వేను ప్రారంభించారు. ప్రజల నుంచి సర్వే వివరాలను ఆడిగి తెలుసుకున్నారు.

## ఆర్ ఆర్ ఆర్ సర్వేను అడ్డుకున్న రైతులు

**నవాబుపేట నవంబరు 9, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఆర్ ఆర్ ఆర్, రింగ్ రైలు మార్గం నిర్మాణం కోసం ఆర్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని శనివారం మాదిరెడ్డిపల్లి, పులుమామిడి గ్రామాల రైతులు అడ్డుకున్నారు. తమ భూములను రోడ్డు నిర్మాణ కోసం దారదత్తం చేయలేమని వారు సర్వేను అడ్డుకున్నారు. ఏలాంటి సమాచారం లేకుండానే తమ భూముల్లో సర్వే చేయడాన్ని వారు తప్పుబట్టారు. దాదాపు 400 మంది రైతుల భూములు కోల్పోవాల్సి వస్తుందని ఉన్న కొద్దిపాటి భూమిని కోల్పోతే మాగతేంటని వారు ప్రశ్నించారు. ఈ భూములనే నమ్ముకొని జీవనం సాగిస్తున్నామని వారు అన్నారు. ఈ భూమి తీసుకుంటే మా బతుకులు బజారున పడతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మా విన్నపాన్ని ఆలకించి భూములు తీసుకోవద్దని వారు కోరారు. రైతులతో ఏలాంటి సంప్రదింపులు లేకుండానే ప్రభుత్వం భూమిలో సర్వేచేయడం ఏమిటని ప్రశ్నించారు. రైతులు సర్వేను అడ్డుకోవడంతో సర్వే నిర్వహాకులు తాత్కాలికంగా విరమించారు. ఇదిలా ఉండగా మండలపరిధిలోని మాదిరెడ్డిపల్లి, వట్టిమీనపల్లి, పులుమామిడి, నారేగూడ, పూలపల్లి గ్రామాల రెవెన్యూ పరిధినుండి ఈరోడ్ల నిర్మాణం జరగనున్నట్లు సమాచారం.

## పారిశుద్ధ్య సిబ్బందికి పనిముట్లు పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 9, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాలకు చెందిన పారిశుద్ధ్య సిబ్బంది 178 మందికి శనివారం గ్లౌజులు, చీపుర్లు, మాస్కులు చైర్మన్ బి. కొండల్ రెడ్డి పంపిణీ చేశారు. మున్సిపల్ పరిధిలో ఇటీవల విలీనమైన కొర్రెముల, ప్రతాప సింగారం, చౌదరిగూడ, కాచవాని సింగారం, వెంకటాపూర్ గ్రామాల పారిశుద్ధ్యసిబ్బందికి పనిముట్లు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కార్మికులు తమకు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, మేనేజర్ అంజన్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి పాల్గొన్నారు.

## అవుశాపూర్ షానూర్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు



అవుశాపూర్‌లోని షానూర్ బాబా దర్గా దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 9, ప్రభాత వార్త:** వంద సంవత్సరాల చరిత్ర కల్గిన షానూర్ బాబా అవుశాపూర్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఈ నెల 14వతేది నుండి మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు మీర్‌షాబుద్దీన్ అలీ ఖాన్ అలియాస్ ఖాజా నవాబ్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని అవుశాపూర్ షానూర్‌బాబా దర్గాలో ఈ నెల 14 వ తేది నుండి 107 వ ఉర్సు ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే దర్గాగా పేరొందిన షానూర్ బాబా ఉర్సు ఉత్సవాలు కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గొని పూజలు చేస్తారు. . ఉర్సు ఉత్సవాల సందర్భంగా ముస్లీం మత పెద్దలు ఖురాన్ పఠనం చేసి భక్తులకు ప్రసాదం పంపిణీతో పాటు అన్నదానం చేస్తారని తెలిపారు. ఉర్సు ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటా అసౌకర్యం కలుగకుండా పారిశుద్ధ్యం, తాగునీటి వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. గత కొన్నియేండ్లుగా ప్రత్యేకత కల్గిన ఉర్సు ఉత్సవాలకు మున్సిపల్ పరిధిలోని భక్తులకే గాక నగరంలోని ముస్లీం సోదరులు దర్గాను సందర్శించి ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు. ఉర్సు నిర్వాహకులు మీర్ హసిం అలీఖాన్ అలియాస్ సర్ఫరాజ్ నవాబ్, మీర్ మోహినుద్దీన్ అలీఖాన్‌ల పర్యవేక్షణలో ఉర్సు వేడుకలు జరుగుతాయని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఉర్సు వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే

**కోట్‌పల్లి,నవంబరు 9,ప్రభాతవార్త;** కోట్‌పల్లిమండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో శనివారం నాడు ఉదయం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి,ఇంటింటికివెళ్లి కుటుంబ వివరాలు సర్వే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామంలో ఉన్న ప్రతి ఒక కుటుంబం సర్వే చేయించుకోవాలన్నారు.మీ ఇంటివద్దేఅధికారులు రావడం జరుగు తుందని మీ కుటుంబ వివరాలు ఇచ్చి సర్వే చేయించుకోని అధికారులకు సహకరించాలని వారు పేర్కొన్నారు. ఆయన వెంట కారోబార్ అశోక్, ఉన్నారు.

## ఘనంగా భీం భరత్ జన్మదిన వేడుకలు




భీంభరత్‌ను సన్మానిస్తున్న నాయకులు

**షాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ పామెన భీంభరత్ జన్మదిన వేడుకలు మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లో ఆయన నివాసంలో శనివారం ఘనంగా జరిగాయి. పీఏసీఎస్ వైస్ చైర్మెన్ మద్దూరి మల్లేష్, మాణిక్యంగౌడ్, బాస నర్సింలు, బిక్షపతిగుప్తా, బాల్‌రాజ్, సత్యనారాయణ, యాదగిరి, బుచ్చయ్య, రమేష్, షాబాద్ మండల నాయకులు పాల్గొని భీంభరత్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# తగ్గుతున్న రబీ జొన్న సాగు-పత్తి, కందిపైనే రైతుల దృష్టి



### రొట్టెకు దూరమవుతున్న జనం

**వికారాబాద్ జిల్లా,నవంబరు9ప్రభాతవార్త,:** పేదలకే పరిమితమైన తెల్లజొన్న రొట్టెలు ప్రస్తుతం స్టార్ హోటళ్లలో కూడా ధనికులు ఎగబడి తింటున్నారు. జనాభాలో అధికశాతం మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉండటం వల్లవరి అన్నం కంటే జొన్నరొట్టెల వైపు మొగ్గు చూపెడుతున్నారు. వైద్యనిపుణులు కూడా జొన్న రొట్టెలను తీసుకుంటే ఆరోగ్యానికి మేలుచేస్తుందని చెబుతున్నారు. శరీరంలో కొవ్వునుపెంచకుండా జొన్నరొట్టె కాపాడ టమే కాకుండా పౌష్టికాహారం కూడా లభిస్తుంది. దక్షిణ కర్నాటకలో ఇప్పటికీ సుమారు 80శాతం ఇళ్లలో ఉదయంపూట జొన్న రొట్టెలను అల్పా హార ంగా తీసుకుంటున్నారు. వికారాబాద్ జిల్లా కూడా కర్ణా టకు ఆనుకొనికు ని ఉన్నందున జొన్న రొట్టెకు ప్రాధాన్యతనిస్తారు. కొడంగల్, పరిగి, తాండూ రు ప్రాంతా ల్లో జొన్న రొట్టెలు తయారు చేయడం ప్రత్యేకత. హోటళ్లలో కూడా విక్ర యిస్తున్నారు. వారికి భలేగిరాకీ ఉంటుంది.

దీన్ని ఆసరగా తీసు కుని జొన్నరొట్టె తయారీ కేంద్రాలను దీన్నిఆసరాగా తీసుకుని జొన్నె రొట్టె తయారు చేసుకునిచాలామంది ఉపాధి పొందుతున్నారు. అయితే, క్రమక్రమంగా జొన్నసాగు విస్తీర్ణం గణనీయంగాతగ్గిపోయింది. కొంతకాలంగా కర్నా టక రాష్ట్రంనుంచి తెల్లజొన్నలను దిగుమతి చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా మార్కెట్‌లో క్వింటాలుకు రూ.4 వేలకు పైగా ధర పలుకుతోంది. ప్రతిఏటా రబీ సీజన్ అక్టోబరు చివరివారంలోజొన్నలను విత్తుకుంటారు. ఫిబ్రవరి చివరివారం నుంచి పంట దిగుబడులు మొదలవుతాయి. మార్చి నాటికల్లా జొన్న రాశులు రైతుల ఇళ్లకు చేరుతాయి. 2002-03 తర్వాత జొన్న సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గడం గమనార్హం. 10వేల ఎకరాలలో పండించే జొన్న కేవలం వెయ్యి ఎకరాలకు పరిమితం చేశారు. క్రమంగా ఇదేపరిస్థితి నెలకొందని వ్యవ సాయఅధికారులు చెబుతున్నారు.నీటి విని యోగం, రసాయన ఎరువుల వాడకం లేకుండా జొన్నపంట పండుతుంది. పెద్దగా ఖర్చు చేయని జొన్న పట్లరైతన్నలు దూరం కావడానికి పలు కారణాలూ ఉన్నాయి. ఖరీఫ్‌లో ఇతరపంట సాగు విస్తీర్ణం గణనీయంగా పెరగడం వల్ల రైతులు జొన్నపట్ల అనాసక్తి చూపుతున్నారు. 50 వేల హెక్టార్లలో కంది, మినుము,పెసర, ధాన్యం, పత్తి, మొక్కజొన్నపంట వేసుకుంటున్నారు. మినుము, పెసరపంటలు సెప్టెంబరు మాసాంతం వరకు చేతికి అందుతాయి. అక్టోబరు, నవంబరు మాసాల్లో మొక్క జొన్న, పత్తి, డిసెంబరు నుంచి కందులు చేతికి వస్తు న్నాయి. దానివల్ల ఏడాదికి కేవలం ఒకే సీజన్ పంటలకు పరిమిత మవుతున్నారు. రబీలోవేసుకునే జొన్నకుఅక్టోబరు మాసం అను కూలంగా ఉంటుంది. అప్పటి వరకు ఖరీఫ్ పంట లు చేతికి రానందున రైతులు జొన్న పంటకు దూరమవుతున్నారు. పలుచోట్ల ఖరీఫ్‌లో ఎలాంటి పంటలు పండించని రైతులు రబీ జొన్న వేసు కుంటున్నారు. అందులోనూ నల్లరేగడి భూము ల్లోనే జొన్నపంట అధికంగా పండుతుంది. మరో వైపు అడవి పందుల బెడదకూడా రైతులను కలవర పడుతోంది. రాత్రిపూట అడవిపందుల మందపంటను మేస్తున్నాయి. వాటి బారినుంచి బయట పడలేక సాగుకు దూర మవుతున్నారు. ఇలా పరిస్థితిలో జొన్న పంటకు రైతన్న దూర మైతే నిత్యం అల్పాహారంగా తీసుకునే ప్రజలు రొట్టెకుదూరం కావాల్సివస్తుందిన ఆందోళన వ్యక్తం అవుతుంది.

# సదర్ వేడుకలకు సర్వం సిద్ధం

### తరలిరానున్న ప్రముఖులు, ప్రజాప్రతినిధులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 09 :** షాద్‌నగర్ పట్టణంలో సదర్ ఉత్సవాలకు సర్వం సిద్ధం చేసినట్లు షాద్‌నగర్ యాదవ సదర్ కమిటీ అధ్యక్షులు నడికుడ యాదగిరి యాదవ్ తెలిపారు. పురాణాలు, ఇతిహాసాల ప్రకారం యాదవ కులస్థులు శ్రీకృష్ణుని వారసులుగా ఉన్నారని, శ్రీకృష్ణుడు ఆవుల మందలను పెంచి పోషించారని, అనంతరం అది కొన్ని సామాజిక తంగతులకు, కులాలకు పశువులను పెంచడం ఒక వృత్తిగా మారిందని యాదగిరి యాదవ్ తెలిపారు. యాదవ కులస్థులు పశు సంపదను పెద్ద ఎత్తున కలిగి ఉంటారని, తమ వృత్తి నుండి ఆవిర్భవించిన ఉత్సవమే నేడు సదర్ ఉత్సవాలుగా అందరి ఆదరణ పొందిందని అన్నారు. అలంకరించిన దున్నపోతులతో యువకులు కుస్తీ పట్టడం సదర్ పండగ ప్రత్యేకత అని తెలిపారు. ఆదివారం జరగనున్న సదర్ సయ్యాటకు సర్వం సిద్ధం చేసినట్లు అధ్యక్షుడు నడికుడ యాదగిరి యాదవ్ తెలిపారు.

**ప్రత్యేక ఆకర్షణగా హర్యానా బుల్స్**

సదర్ పండగను మరింత ఆకర్షణీయంగా ఉండాలని హర్యానా నుండి ప్రత్యేక వాహనంలో దున్నపోతులను తేనున్నట్లు నడికుడ యాదగిరి యాదవ్ తెలిపారు. ఛాంపియన్‌లుగా నిలిచిన హర్యానా బుల్స్ శ్రీకృష్ణ, 33 కోట్ల విలువ గల కింగ్ బుల్ సదర్ వేడుకలలో ప్రత్యేకంగా నిలుస్తాయని తెలిపారు. ఈసారి షాద్‌నగర్‌లో జరిగే సదర్ వేడుకలలో మూడు దున్నలు సందడి చేయనున్నట్లు తెలిపారు.

**సదర్ వేడుకలను విజయవంతం చేయండి**

షాద్‌నగర్ పట్టణంలో యాదవులు సదర్ వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. పట్టణంలోని 22వ వార్డుకు చెందిన సీనియర్ నాయకులు నడికుడ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ప్రతియేటా సదర్ ఉత్సవాలను నిర్వహించినట్లే ఈసారి కూడా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నారు. ఈ వేడుకలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, బీష్వ కిష్టయ్య, అంజయ్య యాదవ్, ప్రతాప్ రెడ్డి, యాదవ సంఘాల పెద్దలు, ఇతర వర్గాల నాయకులు పెద్దఎత్తున హాజరు కానున్నారు. ఈ సదర్ ఉత్సవాలను విజయవంతం చేయాలని యాదగిరి యాదవ్ కోరారు.

# ఘనంగా ఆంజనేయస్వామి పల్లకి సేవ

### పెద్దఎత్తున పాల్గొన్న భక్తులు



గోశాల సంరక్షణకు విరాళాన్ని అందజేస్తున్న దాతలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త,నవంబరు 9 :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలీపూర్ చౌడమ్మగుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన బృందం ఆధ్వర్యంలో స్వామి వారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ జయజయ రామ అంటూ భక్తులు పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థ, ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దేవాలయ ఆవరణలోని శ్రీకృష్ణ గోశాలకు శ్రీ లక్ష్మీ స్టీల్ అండ్ సిమెంట్ మార్కెటింగ్, చిట్టినాడ్, దాల్మియా సిమెంటు డీలర్ శివకుమార్ 11 వేల రూపాయల విలువ గల ఒక ట్రాక్టర్ వరిగడ్డిని దానం చేశారు. అదేవిధంగా పట్టణానికి చెందిన దుర్గాప్రసాద్, స్పందన దంపతులు రూ.11 వేలు విరాళంగా అందజేశారు.

దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కానుగు అనంతయ్య, అన్నారం రఘు గౌడ్, గడ్డమీది రమేష్, చెట్ల వెంకటేష్, రఘునందన్ రెడ్డి, క్యాసెట్ శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘవేందరన, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి,కృష్ణచారి, శంకరయ్య యాదవ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, ప్రవీణ్ గౌడ్, పద్మ వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన, భక్త బృందం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆవిష్కరణలు ... ఆకట్టుకున్న అద్భుతాలు



విద్యార్థి వేషధారణకు సర్టిఫికెట్ ఇస్తున్న విద్యావేత్త రాజేంద్రప్రసాద్



సైన్స్ ఫెయిర్‌లో కిడ్నీ ప్రక్రియను వివరిస్తున్న దృశ్యం

### విద్యార్థులు సృష్టించిన మరో ప్రపంచం
### ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 09) :** చేయి పట్టి నడిపించేవారు ఉంటే వడివడిగా అడుగులు వేసే చిన్నారుల మేధస్సుకు పదునుపెట్టే వారు ఉంటే అరుణోదయపు ఉషస్సుల్లా అకాశమంత వెలుగులు నింపుతారు.. తమ తేజస్సును ప్రపంచానికి పంచుతారు.. అలాంటి అద్భుతమే షాద్‌నగర్ పట్టణంలోని ఠాగూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో కనిపించింది. పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ 3.0లో వివిధ ప్రయోగాల రూపంలో చిన్నారులు అద్భుతాలను ఆవిష్కరించారు. చూపరులను ఆశ్చర్యానికి గురిచేసి వారి ప్రశంసలను అందుకున్నారు. విద్యార్థులంతా తమ మేధస్సుకు పదునుపెట్టి చిన్నారి శాస్త్రవేత్తలుగా మారిపోయి చేసిన ప్రయోగాలతో ఆవిష్కరించబడిన ఈ మరో ప్రపంచంలోకి అడుగుపెడితే. .ఠాగూర్ ఉన్నత పాఠశాల అధినేత ఎన్.కె. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో చిన్నారుల ప్రతిభకు పదును పెట్టడంలో భాగంగా సైన్స్ ఫెయిర్ 3.0ను శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. మొత్తం 300 మంది విద్యార్థులను ఇందులో భాగస్వాములను చేశారు. అంతేకాకుండా ఐదు వేల పుస్తకాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇక చిన్నారులు తమకు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రకరకాల ప్రయోగాలతో అలరించారు. ఉపాధ్యాయులు, సహ విద్యార్థులే కాకుండా ప్రదర్శనకు వచ్చిన తల్లిదండ్రులు సైతం విద్యార్థుల మేధస్సును చూసి ఆశ్చర్యపోవడం అక్కడ కనిపించిన దృశ్యం. చక్కని ప్రయోగాత్మక అంశాలను తయారు చేయడమే కాకుండా వాటి గురించి వచ్చిన వారికి అనర్గళంగా వివరిస్తూ తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, వ్యవస్థాపకుడు ఎన్.కె.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులలో తమకే తెలియని అత్యద్భుతమైన మేధస్సు దాగి ఉంటుందని, దానిని వెలుగులోకి తేవలసిన బాధ్యత ఉపాధ్యాయులపైన ఉంటుందని అన్నారు. విద్యార్థులు తమ నమ్మకాన్ని నిలబెడుతూ అదుర్భుతమైన ప్రయోగాలతో అలరించాలని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల చేత ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాలు చేయిస్తామని ఆయన వివరించారు. ఇక విద్యార్థుల ప్రయోగాల విషయానికొస్తే కూరగాయలు, అవి శరీరానికి చేసే మేలుతో మొదలుకొని దేశ అభ్యున్నతికి ఉపయోగపడే ప్రాజెక్టు దాకా ఎన్నో ప్రయోగాలు విద్యార్థుల అరచేయి నుండి ఆవిష్కరించపడ్డాయి. ఆరోగ్య సమస్యలు, వాటికి పరిష్కారాలు, సైన్స్, దాని అవసరాలు, సమాజసేవలో పోలీసు, మిలటరీ పాత్ర, స్వాతంత్ర్య ఉద్యమంలో సమరయోధుల పాత్ర, శరీరంలో విటమిన్ల అవసరం, పండగలు, సంస్కృతి, వంతెనలు వాటి అవసరాలు, ఉపాధ్యాయులు - సమాజంలో వారి పాత్ర, వ్యవసాయం - దేశానికి అందిస్తున్న ప్రయోజనం.. ఇలా ప్రతి అంశంపైన విద్యార్థులు చేసిన ప్రయోగాలు అద్భుతంగా కనిపించాయి. విద్యార్థులను ప్రయోగాలను ప్రత్యక్షంగా వీక్షించిన ప్రిన్సిపల్ శివరాం ప్రసాద్, ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కార్తీక్, రంగరాయ ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ వంశీ కేశవరం, జర్నలిస్టులు, ఉద్యోగులు, విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించడం విశేషం.

**అలరించిన వేషధారణలు**

మరోవైపు వివిధ సందేశాలను ఇస్తూ విద్యార్థుల వేషధారణలు చూపరులను ఎంతగానో అలరించాయి. దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపి తెల్లదొరల నుండి మనకు విముక్తి కల్పించిన జాతీయ నాయకులుగా, తమ శ్రమ, శక్తితో దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలుగా, దేశ రక్షణకు పాటుపడుతున్న పోలీసులుగా, అక్షరంతో అరుణోదయాన్ని సృష్టిస్తున్న ఉపాధ్యాయులుగా, అదేవిధంగా మూఢనమ్మకాలను నిర్మూలించే క్రమంలో సినీరంగంలో సృషినంచబడిన పాత్రలు చంద్రముఖి, కాంచన తదితర పాత్రల వేషధారణలతో చిన్నారులు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఒకే కార్యక్రమంలో ఇన్ని రకాల ప్రత్యేకతలను చూపుతూ, విద్యార్థులను ఈ దిశగా ముందుకు నడిపిస్తూ వారి మేధస్సును మెరిపించిన పాఠశాల వ్యవస్థాపకులు ఎన్.కె.రాజేంద్రప్రసాద్ అభినందనలు అందుకుంటున్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి




మాట్లాడుతున్న సీపీఐ జిల్లాకార్యదర్శి పాలమాకుల జంగయ్య

**షాబాద్, నవంబరు9, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు.శనివారం షాబాద్‌లో ముదిరాజ్ భవన్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అవలు చేయాలన్నారు. రైతులకు రుణమాఫీని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అదే విధంగా స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు ఇవ్వా లన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థులకు సంబంధించి ఫీజు రియిఒంబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గ కన్వీ నర్ రామస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య, మండల కార్యదర్శి నక్కలి జంగయ్య,నాయకులు రఘురాం, నారాయణ, మధు, రుక్కయ్య, శ్రీశైలం, నర్సయ్య, రాములు, పాండు, బాబురావు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

**షాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కౌకుంట్ల రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం చర్లగూడ గ్రామంలో పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన 350మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు కార్పోరేట్ ఆసుపత్రులు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావాలన్నారు. దాతలు ముందుకు వచ్చి వైద్య సేవలు చేయాలన్నారు. ఇలాంటి అవకాశాలు గ్రామీణప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ ఉన్నారు.

## సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

**మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్**



సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

**షాబాద్, నవంబరు9,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని సోలిపేట్, మద్దూర్, నాగర్‌కుంట, ముద్దెంగూడ, కేశవగూడ గ్రామాల్లో చేపట్టే సర్వేను ఎంపీడీవో అపర్ణ, ఎంపీవో శ్రీనివాస్‌లతో కలిసి ఆయన పరి శీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేకు ప్రజలందరూ సహకరించాలని, సాంఘీక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల తదితర అంశాలకు సంబంధించి సంపూర్ణ వివరాలు సేకరిస్తున్నారనని, సుమారు 76రకాల అంశాలకు సంబంధించి వివరాలు సేకరించి, నిర్ధేశించిన కోడ్‌ల పద్దతి ద్వారా పత్రాలలో నమోదు చేస్తారన్నారు. 6వ తేది నుండి 18వ తేది వరకు ఎన్యుమరేటర్లకు కేటాయించిన గ్రామాల్లో ఇంటింటికి తిరిగి వివ రాలు సేకరిస్తారన్నారు..

## జాతరకు బీర్ల ఐలయ్యను ఆహ్వానించిన నాయకులు



బీర్లయ్యను ఆహ్వానిస్తున్న నాయకులు

**షాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త :** షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్‌లో ఈనెల 18న జరిగే బీరప్ప జాతరకు రావాలని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను నగరంలో ఆయన నివాసంలో కురమ సంఘం నాయకులు కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు సదానందం, జిల్లా కురుమ సంఘం సహాయ కార్యదర్శి సూద యాదయ్య, జిల్లా సంఘం ఉపాధ్యక్షులు రాపోల్ నర్సింలు, సలహాదారులు ప్రభాకర్, కుమార్ తదితరులు ఉన్నారు.

## మహిళల భద్రతే షీటీం లక్ష్యం



**షాబాద్,నవంబర్ 9, ప్రభాతవార్త :** మహిళల భద్రతకు షీటీమ్ ఎప్పు డు అందు బాటులో ఉంటామని చేవెళ్ల షీటీమ్ పీసీవో రేష్మ అన్నారు.శనివారం షాబాద్‌లోని మాంటిసోరిహై స్కూల్‌లో మహిళల భద్రతపై విద్యార్థినులకు అవగాహనసదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలను వేదిస్తే చర్యలు తప్పవన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా షీ టీంలను ఏర్పాటు చేసిందన్నారు. అకతాయిలు మహిళలు, విద్యార్థినీలను అల్లంరి చేస్తే వెంటనే 100కు డయల్ చేయాలన్నారు.వెంటనే పోలీసులు వచ్చి వారిపై తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు.